ప్రేయసికోసం
భార్యను
అంతం చేయాలని
అనుకున్న అతనికి
మిగిలిందేమిటి?

# పొట్టిముత్యాల వనజ కథ

## ఇది యదార్థం

"తేజా! మై స్వీట్ డార్లింగ్... ప్చ్... ప్చ్... ప్చ్..."

"అబ్బ! ఏంటండీ మరీ చిన్న పిల్లాడిలా... ఇప్పుడు టైమెంతైందో తెలుసా! ఆరుగంటలు దాటింది. ఇహ పిల్లల్ని లేపాలి వాళ్ళను స్కూళ్ళకు తయారుచేయించాలి – మిమ్మల్ని హాస్పిటల్ కి సాగనంపాలి..."

"ఊఁ! హాస్పిటల్ ని గుర్తుచేయకోయ్..."

"అయితే – ఇప్పటికైనా ఈ కౌగిలిని సడలించి నన్ను లేవనిస్తారా! లేదా!"

"ఊహూఁ! అది మాత్రం కుదరదు."

"అదిగో! పిల్లలు లేచేశారు!" అంటూ గబుక్కున అతడి బాహుబంధాలనుండి తప్పించుకుని గదిలోంచి బయటకెళ్తూ అతడి వంక ఓరగా చూసి సన్నగా కన్నుగీటి నవ్వింది.

"అమ్మదొంగా! పిల్లలు లేచారని అబద్ధం చెప్పి తప్పించుకుంటావా!"

"మరేం చేయనూ! అలా చెబితేగానీ ఒదిలిపెట్టరాయె! వుండండి — ఓ అయిదు నిమిషాల్లో మాంచి కాఫీ తీసుకొస్తాను!" అంటూ చెదరిన ముంగురులను సవరించుకుంటూ క్రిందికి దిగి వెళ్ళిపోయింది తేజ.

డాక్టర్ రాజీవ్ పేరు మోసిన ఓ పెద్ద సర్జన్. చేసిన ప్రతి ఆపరేషనూ సక్సెస్ అవాల్సిందే గానీ— ఫెయిల్యూర్ అంటూ కాదు కాబట్టే — అతని పేరంటే తెలియని వాళ్ళే లేరు.



రాజీవ్ భార్య తేజ. అందాల భరిణె. పెద్దలు కుదిర్చిన సంబంధమే అయినా పెళ్ళి చూపుల్లోనే ఆమె అందానికి ముగ్ధుడై పోయాడు రాజీవ్.

వారి దాంపత్యం నిత్యకళ్యాణం పప్పతోరణం ఆ దంపతుల ముద్దు మురిపాలు చూస్తుంటే పెళ్ళయి పదేళ్ళు నిండినా ఏడు గడియలుకూడా

కాలేదేమోనని అన్పిస్తూ వుంటుంది.

ముత్యాల్లాంటి ఇద్దరు పిల్లలు ఆరేళ్ళ పాప స్వీటీ నాలుగేళ్ళ బాబు హేపీ!

ఆ రోజు సాయంత్రం స్వీట్సూ ఐస్ క్రీం పాకెట్స్‌తో కారు దిగిన రాజీవ్‌ని చూసి విస్తుపోతూ "ఏంటండీ ఇవన్నీ!'' అంది తేజ.

''ఇవా! చెబుతానుండూ !''అంటూ అవ అవన్నీ హాల్లో సర్ది. మళ్ళీ కారు దగ్గరకెళ్ళి ఓ పెద్ద పాకెట్‌తో తిరిగొచ్చారు.

అర్ధంగాని తేజ అతడి చర్యలన్నీ వింతగా గమనించసాగింది.

''తేజా! ఎలా వుందోయ్ ఈ డైమండ్ నక్లెస్!''

''వ్యాట్! మీకేమైనా మతిపోయిందాండీ. ఇంత ఖరీదు పెట్టి...''

''ఈ పట్టుచీర నీకు వచ్చిందేమో చూడూ!'' పాకెట్ ఓపెన్‌చేసి చీర ఆమె చేతుల్లో పెట్టాడు.

''మైగాడ్! మూడువేల అయిదు వం దలు! ఇప్పుడెందుకండీ ఇంత పెద్ద పట్టు చీర.''

''ఎందుకా! విష్ యూ హేపీ బర్త్‌డే!'' అంటూ అమాంతం తేజని చేతుల్లోకి ఎత్తుకుని ముద్దులతో ముంచెత్తుతూ గాల్లోకి గిరగిరా తిప్పేశాడు.

''అబ్బ! ఆపండీ! అవునూ ఇవ్వాళ నా పుట్టినరోజని నే చెప్పలేదు కదండీ! మరి మీకెలా తెలిసింది!''

''నా దేవత పుట్టినరోజు ఈ దాసుడికి తెలియదనుకున్నావా తేజా! నా గుండెనిండా నీ రూపమే నిండివున్న...''

''ఊ! ఇక చాల్లెండీ! మరి ఇవన్నీ ఎందుకో?'' టేబిల్‌పై వుంచిన పాకెట్స్‌వైపు చూపిస్తూ అంది.

''ఓ! మర్చేపోయాను! నీ బర్త్‌డే సందర్భంగా సింపుల్‌గా పార్టీ ఇద్దామని — ఓ పాతిక ఫ్రెండ్స్‌ని ఫామిలీస్‌తో ఇన్‌వైట్ చేశానోయ్ త్వరగా ఈ చీరకట్టుకుని తయారవ్''

''ఈ ఆర్భాటాలేమిటండీ! అందరి ఎదుటా నిలవాలంటే నాకు సిగ్గు బాబూ!''

''నీ సిగ్గుని క్షణంలో మాయం చేయడానికి నేను లేనేంటి!'' అతడి పెదవులలో ఆమె అధరాల్ని గట్టిగా జుర్రుకుని వదిలిపెట్టాడు.

''వేళాపాళా లేదూ!'' మూతిని తుడుచుకుంటూ ముసిముసిగా నవ్వుకుంటూ చీరందుకుని గదిలోకి పారిపోయింది తేజ.

* * *

''ఫెళ్... ఫెల్... ఫెళ ఫెళా...'' దగ్గర్లోనే పిడుగుపడి గప్పున కరెంటు పోయింది. జరిగిపోయిన స్వర్గధామం లాంటి జీవితాన్ని ఊహించుకుంటున్న తేజ ఆ పిడుగుపాటుకి ఉలిక్కిపడి వాస్తవంలోకొచ్చి చూసింది. అంతా కటిక చీకటి.

మెల్లగా లేచి తారాడుకుంటూ వెళ్ళి గ్లాస్ విండోస్ తెరచింది. బయట కుండపోతగా వర్షం. దానికి తోడు రంయుమని గాలి.

ఆలోచనలో మునిగివున్న తను

ప్రకృతి ఇంత బీభత్సంగా మారడం గమనించలేదు. గంట్రకితం ఈ ప్రకృతి ఎంత హాయినిచ్చింది. ఇప్పుడేమో ప్రళయకాల రుద్రుడిలా... భయానకంగా... చప్పున తన మదిలో రాజీవ్ మెదిలాడు.

ఈ ప్రకృతికి మల్లే రాజీవ్ కూడా వున్నట్లుండి ఎందుకలా మారిపోయాడు. ఈ మూణ్నెల్లబట్టీ వారి వైఖరి చూస్తూంటే అంతుపట్టకుండా వుంది.

ఇది వరకు సాయంత్రం అయిదవగానే ఎన్ని పనులున్నా అవతలకి నెట్టి రయ్యిమని దూసుకువచ్చి నన్ను వారి కౌగిట్లోకి ఇముడ్చుకునే వారు నే నొక్క క్షణం కనబడకపోతే తల్లడిల్లిపోయేవారు.

ఇప్పుడు... నా ముఖం చూడాలంటేనే భయపడుతున్నట్లు తప్పుచేసిన వాడిలా ఇంట్లో వున్న ఆ కాస్సేపూ తప్పుకు తప్పుకు తిరుగుతున్నాడు.

క్రింద హాల్లోవున్న వాల్ క్లాక్ రెండుగంటలు కొట్టింది.

ప్రతి రోజూ శ్రీవారు ఇంత రాత్రి వరకూ ఏం చేస్తున్నట్లు? హాస్పిటల్‌కి ఫోన్ చేస్తే వారు సాయంత్రమే వెళ్ళిపోయారని చెబుతున్నారు.

సాయంత్రమనగా బయలుదేరిన శ్రీవారు ఏ అపరాత్రి వేళకో ఇంటికి చేరుతున్నారూ అంటే! ఈ మధ్య సమయంలో వారు ఎక్కడున్నట్లు ఏం చేస్తున్నట్లు?...

గేటు తీసినచప్పుడు విని మునుపటి ఉత్సాహం కళాకాంతులు పూర్తిగా నశించిన తేజ జీవచ్ఛవంలా వెళ్ళి తలుపు తీసింది.

మేడ మెట్లెక్కుతున్న రాజీవ్‌తో "భోజనం..." అంది.


"అక్కర్లేదని రోజూ చెప్పాలా!" విసుగ్గా అని గబగబా పైకెళ్ళిపోయాడు.

ఉబుకుతున్న కన్నీటిని చీర కొంగుతో తుడుచుకుంటూ డోర్‌లాక్ చేసి వచ్చింది.

రాజీవ్ బాల్కనీలో ఈజీ చైర్‌లో కూర్చుని సిగరెట్టు మీద సిగరెట్టు కాలుస్తూ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

ఇన్నాళ్ళబట్టీ వారే మారుతారని మౌ

## ఇంటింటి చిట్కాలు



అరటికాయ తరిగినపుడు చేతులు నల్లగా అవుతాయి. ఇది అందరికీ ఎదురయ్యే అనుభవమే! అయితే పులిసిన పెరుగు లేక మజ్జిగతో అలా నల్లబడిన చేతిని కడుక్కోండి! మచ్చలు మటుమాయం అవుతాయి.

దోమల్ని ఇంట్లోంచి తరిమి గొట్టటం ఈనాడు ఒక పెద్దపని. దోమల మందులూ, టార్టాయిస్‌లూ ఎంతో డబ్బు ఖర్చు పెడ్తూంటాం! ఇకనుంచి ఓ ఉల్లిపాయను అడ్డంగా చీల్చి ట్యూబ్‌లైట్‌కు గానీ, బల్బుకుగానీ వేలాడగట్టండి దోమలు మీయింట్లోంచి పారిపోతాయి.

జూపిటర్

నంగా ఎదురుచూస్తున్న తేజకు నిరాశే ఎదురైంది. ఇహ జాగు చేస్తే లాభం లేదు. ఎందుకు వారలా ప్రవర్తిస్తున్నారో తెలుసుకోవాలి.

లేని ధయిర్యాన్ని కూడ గట్టుకుని అడుగులో అడుగేసుకుంటూ రాజీవ్‌ని సమీపించింది — తేజ.

''మీరు ప్రతి రోజూ ఇంతాలస్యంగా...''

''హాస్పిటల్‌లో వర్క్ ఎక్కువగా వుంటుంది...''

''హాస్పిటల్‌కి ఫోన్‌చేస్తే మీరు సాయంత్రమే...''

''ఓహో! అక్కడికే ఫోన్లు చేసి తెలిసికుంటున్న దానివి నన్నెందు కడగడం...''

''నేనే మన్నానండీ మీకింత కోపం నన్నపార్థం చేసుకోకండి! ఈ మధ్య నిద్దట్లో నాకు స్వేచ్ఛ కావాలి... స్వేచ్ఛ లేనిదే నేను బ్రతకలేను'' అని పలవరిస్తున్నారు. మీకు స్వేచ్ఛ లేకపోవడం ఏమిటండీ! చెప్పండి! భార్యగా మీ బాధల్లో నన్నూ పాలుపంచుకోనివ్వండి. ఎవరైనా దుర్మార్గులు మిమ్మల్ని..''

''నేనేం చిన్నపాపాయి ననుకున్నావా! దుర్మార్గులు నన్ను బంధించడానికి చూడూ! నీకిదే ఫైనల్ వార్నింగ్. నీ హద్దుల్లో నువ్వుండు. నా మీద పిచ్చిలా వ్యవహరించకు అండర్ స్టాండ్'' బిగ్గరగా అరిచా డు.

దుఃఖాన్ని నిగ్రహించుకోలేక వెక్కుతూ అక్కడ్నుంచి వెళ్ళిపోయింది తేజ.

తేజను అనవసరంగా కోపగించుకున్నందుకు రాజీవ్ బాధపడ్డాడు. అతడెందుకో ఈ రోజు చాలా చికాకుగా వున్నాడు.

''స్వేచ్ఛ సంగతి తేజకి తెలిసిపోయిందా! ఇక దాచడమెందుకు? చెప్పేస్తే! చెబితే! మృదువైన మనసుగల తేజ ఈ వార్తవిని తట్టుకోలేక ఏదైనా అఘాయిత్యానికి పూనుకుంటే!

తను చట్టం కోరల్లో దోషిగా నిలబడిపోతాడు — లోకం తనను హంతకుడిగా ముద్ర వేస్తుంది. తేజ నాన్నగారు 'ఎస్.పి' నన్ను వూరికే వదిలిపెట్టరు. ఉరికంబం ఎక్కించి తీరుతారు. అందులోనూ వారికి తేజ ఒక్కగా నొక్క గారాల పుత్రిక.

అందువల్లే! తను ఈ తర్జన భర్జనలతోనే ఎటూ చెప్పలేక — ఏదీ తేల్చలేక ఇన్నాళ్ళుబట్టి ఇరకాటంలోపడి కొట్టు మిట్టాడుతున్నాడు.

కానీ! స్వేచ్ఛ ఇక ఆగనంటుంది. డిలే చేస్తే ఆమె గౌరవ్‌ని పెళ్ళిచేసుకుని స్టేట్స్‌కెళ్ళిపోతానని బెదిరిస్తోంది.

గౌరవ్ స్టేట్స్‌కెళ్ళడానికి ఇంక పదిహేను రోజులే వ్యవధి వుంది. తను ఈ లోపలే స్వేచ్ఛమెళ్ళో తాళి కట్టేసెయాలి.

'స్వేచ్ఛను నా అర్ధాంగిగా చేసుకోవాలంటే తేజను నా జీవితంలోంచి పూర్తిగా తొలగించాలి.

తేజే కావాలనుకుంటే స్వేచ్ఛను

మరచిపోవాలి' ఇది స్వేచ్ఛ పెట్టిన షరతు.

తేజనైనా వదులుకోగలనేమో కానీ పరువంతో పరవళ్ళు తొక్కుతూ ఏ మగాడినైనా — తన ఒంపు సొంపులతో ఇట్టే చిత్తుచేయగల స్వేచ్ఛను వదులుకోలేను.

'స్వేచ్ఛా! మై డియర్ స్వేచ్ఛా! సెక్స్‌లో ముంచెత్తి కొత్త రుచులను చూపించి నన్నొక పిచ్చివాడిని చేసిన ఓ స్వేచ్ఛా! నువ్వునాకు కావాలి నువ్వు లేనిదే నేను బ్రతుకలేను... బ్రతుకలేను...''

రాజీవ్ మనసు స్వేచ్ఛ చుట్టూ పరిభ్రమించ సాగింది.

''ఈ రోజు క్రొత్తగా లేడీ డాక్టర్ మిస్ స్వేచ్ఛ లేబర్‌వార్డ్ ఇన్‌ఛార్జిగా వచ్చారు సార్! ఆమె చాలా అందంగా వుందిసార్... ఏ హీరోయినైనా ఆమె ముందు దిగదుడుపే...''


తను చూస్తూన్న ఆపరేషన్ చార్ట్‌లోంచి... కళ్ళెత్తి సీరియస్‌గా అతడివైపు చూడగానే ఉత్సాహంగా చెప్పుకుపోతున్న ఆ అసిస్టెంట్ చప్పున సర్దుకుని సారీ చెబుతూ ఆ గదిలోంచి వెళ్ళిపోయాడు.

ఆపరేషన్ థియేటర్‌లోంచి వస్తూన్న రాజీవ్ దగ్గరికెళ్ళి విష్‌చేసి తనని తాను ఇంట్రడ్యూస్ చేసుకుంది స్వేచ్ఛ.

ఇంకో ఆపరేషన్ కేసుగురించి ఆలోచిస్తూండటంవల్ల మామూలుగా విష్‌చేసి వెళ్ళిపోయాడే గానీ! ఆమెని పెద్దగా గమనించలేదు.

కానీ! స్వేచ్ఛ మాత్రం ఆరడుగుల అందగాడైనా రాజీవ్‌ని చూడగానే తన మనసుని పారేసుకుంది. పెళ్ళంటు చేసుకుంటే రాజీవ్‌నే చేసుకోవాలనుకుంది. అప్పట్నుంచీ అతడివైపు ఓ చూపువేసి వుంచి సమయం కోసం ఎదురుచూడసాగింది.

ఆ రోజు... సాయంత్రం ఐదు గంటలు



కావస్తూంది. రాజీవ్ ఇంటికి బయలుదేరబోతున్నాడు.

"ఎక్స్‌క్యూజ్ మీ సర్!" తియ్యనైన కోకిల కంఠం.

తలెత్తి చూశాడు.

పలుచటి చీరలోంచి బిగుతుగా పొంగుకొచ్చి లోనెక్ జాకెట్‌లోంచి తొంగిచూస్తున్న ఎత్తయిన ఆమె ఎద క్షణకాలం అతడి గుండెల్లో మన్మథ బాణాల్ని సంధింపచేసింది. "అక్కడే" చిక్కుకుపోయి వున్న తన చూపుల్ని చటుక్కున పక్కకు తప్పించి ఏమిటన్నట్లు చూశాడు.

మత్తుగా వున్న సోగకళ్ళతో చిలిపిగా చూస్తు "ఇవ్వాళ నా బర్త్ డే సార్! అందర్నీ ఇన్‌వైట్ చేశాను. మీరు కూడా తప్పకుండా రావాలి సార్"

"మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే! నేనివ్వాళ రాలేనండీ. అర్జంటుగా ఇంటికెళ్ళాలి" ఇవ్వాళ తమ 'మ్యారేజ్ డే' అని చెప్పబోయి... ఆగిపోయాడు.

ఎందుకంటే మిగతా డాక్టర్స్ అంతా విన్నారంటే పార్టీ ఇయ్యమని గొడవచేస్తారు. ఇవన్నీ తేజకు నచ్చదు. అందువల్లే చెప్పలేకపోయాడు రాజీవ్.

"సార్! మీ ఇంటికెళ్ళే దారిలోనేనండీ మా ఇల్లు ఒక్క నిమిషం మా ఇంట్లో కాలుపెట్టి వెళ్ళిపోండి అంతేచాలు ఇప్పటికే అందరూ వచ్చేసుంటారు. ప్లీజ్!"

ఆమె అంతగా బ్రతిమాలుతూంటే కాదనలేక ఇబ్బందిగా వాచీవంక చూసుకున్నాడు.

వెంటనే స్వేచ్ఛ ఫ్రంట్ సీట్‌లో కూర్చుని పోనివ్వమంది.

ఆమె చొరవకు ఆశ్చర్యపోయాడు రాజీవ్. ఈవిడ కళ్ళల్లో ఏదో సమ్మోహనాస్త్రం వున్నట్టుంది.

ఒక్కసారి చూస్తే చాలు — ఇంకా ఇంకా చూడాలన్పించే అందమైన ముఖవర్చస్సు బిగుతైన ఒంపు సొంపు లు.

స్వేచ్ఛ — ఏదేదో మాట్లాడేస్తూ మధ్య మధ్యలో తనే విరగబడి నవ్వుతోంది.

ఆ నవ్వులో ఆమె పయ్యెద జారిపోయినా పట్టించుకోవడంలేదు.

ఆ నవ్వును చూస్తూంటే వెగటు కలగడంలేదు. ఇంకా ఇంకా 'అక్కడ' చూడాలన్పిస్తోంది.

ఏమిటి? ఈమెలో ఈ వింతైన ఆకర్షణ!

"ఆ పచ్చ మేడముందాపండి సార్!" చూపుడు వ్రేలితో చూపిస్తూ అంది.

కారుని పార్కుచేసి స్వేచ్ఛని అనుసరించాడు రాజీవ్.

"పార్టీ అన్నారు. ఇంట్లో ఒక్కరూ లేరే!" అన్నాడు ఆశ్చర్యపోతూ...

"అందరూ ఆ గదిలో వున్నారు రండి సార్!" అంటూ మూలనున్న ఆ గదిలోకి దారితీసింది.

"ఇదిగో చూశారా! ఇక్కడ ఎంతమంది వున్నారో!"

స్వేచ్ఛ చూపిస్తూన్నవైపు చూశాడు. అక్కడ నిలువెత్తు అద్దాలు మూడు అమర్చి వున్నాయి. అందులో రాజీవ్ ప్రతిబింబాలు లెక్కకు మించి కనబడుతున్నాయి.

"అయితే! మీరెవర్నీ పిలవ

లేదన్నమాట!''

ఆ మాటతో స్వేచ్ఛ బెడ్‌పై వెల్లకిలా పడుకుని నవ్వసాగింది.

ఆ నవ్వులో... ఆ ఊపులో ఆమెలోని ప్రతి అంగ అంగమూ కదులుతోంది.

కనురెప్పకూడా ఆర్పకుండా ఆ కదలికల్ని ఇంకా చూడాలన్పిస్తోంది.

ఈ రోజు ఏమైంది నాకు! ఈ స్వేచ్ఛ సాంగత్యంలో పిచ్చాడినై పోతున్నానేమిటి? ఈమెలో నిజంగా అయస్కాంత శక్తి వుందా!

''నేను ఆహ్వానించింది మీ ఒక్కర్నే! నాకు నచ్చిన వాడు నేను మెచ్చినవాడు మీరే! వుండండిసార్! డ్రింక్స్ తీసుకొస్తాను...'' అంటూ లేడిపిల్లలా చెంగుచెంగున వెళ్ళిపోయింది.

ఏమీ తోచక అటూ ఇటూ కాస్సేపు పచార్లుచేసి కుర్చీలో కూర్చుని చుట్టూ పరికించసాగాడు.

విశాలమైన గది మధ్యలో డబ్బుల్ కాట్. చుట్టూ పూర్తి నగ్న చిత్రాలు గోడలకు అందంగా వ్రేలాడుతున్నాయి.

స్వేచ్ఛ ఓ పెద్ద ట్రేలో డ్రింక్స్ నాలుగు ప్లేట్లు చికెన్ పీక్స్ చిప్స్ తీసుకొచ్చింది.

అవిచూడగానే ''హాట్ డ్రింక్స్! నాకలవాటు లేదు!'' అంటూ లేచాడు.

''ఇది హాట్ డ్రింక్స్ కార్నర్! చాలా లైట్ డ్రింక్ లేడీస్ డ్రింక్! నేను తీసుకుంటున్నానుగా! ప్లీజ్! ఈ రోజు నన్ను డిజప్పాయింట్ చేయకండి సార్!'' గోముగా అంటూ చనువుగా చేయందుకుని బెడ్‌పై కూర్చోపెట్టింది.

ఆప్యాయతతో రాజీవ్ నరాలన్నీ ఒక్కసారిగా జివ్వుమని లాగాయి.

తేజకీ స్వేచ్ఛకీ ఎంత తేడా!

తేజ ఎప్పుడూ సిగ్గుతో ముద్దమందారంలా ముడుచుకు పోతూంటుందే గాని ఫ్రీగా మూవ్ అవదు.

స్వేచ్ఛ గంగలా దుమికే సెలయేరులా నవ్వుతూ తుళ్ళుతూ సముద్రతరంగాల్లా ఉరకలు పరుగులు పెడుతూ బంగారు లేడిలా చెంగు చెంగున గంతులేస్తూ అభిసారికలా



## వేడి

సర్వర్ కాఫీ తెచ్చి పెట్టాడు కోదండం ముందు. కాఫీలో ఈగను చూసి

''ఇదేవిటయ్యా. ఇందులో చచ్చిన ఈగవుంది. చూసుకోలేదా?'' కోపంగా అడిగాడు కోదండం.

''వేడికాఫీ.. వేడి కాఫీ..అని మీరే అడిగారు. అంతవేడి కాఫీలో పడిన ఈగ చావకుండా ఎలా వుంటుంది'' విరాగ్గా అన్నాడు సర్వర్.

కె.వెంకటరామ అక్కయ్య
(కంకిపాడు)

అభినయాలు ఒలికిస్తూ — రతీ దేవిలా రాస క్రీడల్లో ముంచెత్తుతూ ... భార్యంటే ఇలా వుండాలి. స్వేచ్ఛను పెళ్ళి చేసుకోబోయేవాడు ఎంత అదృష్టవంతుడో!...

వాస్తవంలోకొచ్చి చూసిన రాజీవ్ అర్ధనగ్నంగా వున్న స్వేచ్ఛ లతలా అతడిని అల్లుకుపోయింది. ఆ ఆలింగనంతో అతడిలో ఏదో మత్తు ఆవహించింది. డ్రింక్ సేవించినందువల్ల మెదడంతా మొద్దుబారిపోయింది.

అతడికి భార్యా పిల్లల్లు గుర్తురావడంలేదు.

ఇప్పుడతని హృదయంలో స్వేచ్ఛ అతడి సర్వస్వం స్వేచ్ఛ ... స్వేచ్ఛతో సెక్స్ ఎంత హాయిగా వుంది. ఏదో స్వర్గసుఖాల్లోకి శరీరం తేలిపోతూంది.

సుఖమంటే ఇంత మధురంగా వుంటుందా!

స్వేచ్ఛ శృంగార కేళిలో గంటలు క్షణాల్లా గడిచిపోతున్నాయి. టైమెంతయిందో కూడా తెలియడంలేదు.

"స్వేచ్ఛా! నువ్వు లేనిదే నేను బ్రతుకలేను ఐలవ్‌యూ స్వేచ్ఛా! ఐ లవ్యూ". స్వేచ్ఛను పూర్తిగా ఆక్రమించబోయేంతలో చప్పున అతడిని ప్రక్కకు తోసేసి నైటీ వేసుకుంది.

ఊహించని ఆ చర్యకు దిగ్భ్రాంతి చెందాడు.

"మిస్టర్ రాజీవ్! ఆడదంటే ఆటబొమ్మ నీ సుఖాన్నందించే కీలుబొమ్మనీ అనుకున్నావా! నాకు మీరంటే ఇష్టం — మీకూ నేనంటే ప్రేమ వుందని ఇప్పుడే తెలిసింది.

సో! ఇక ఆలస్యమెందుకు? మనిద్దరం పెళ్ళి చేసుకుందాం! అప్పుడే నీకు నన్ను అర్పించుకుంటాను అంతవరకూ..."

"పెళ్ళా!!!"

"అవును! మీకు సుఖాన్ని పంచిపెడుతూ వుంపుడుగత్తెగా పదిమందిలో పలుచనకాలేను. నాకు మీ భార్యగా ఓ గౌరవ స్థానం కావాలి..."

'సరే! తేజతో చెప్పిచూస్తాను. నా సుఖసంతోషాలకు ఆమె ఎప్పుడూ అడ్డు చెప్పదు. లోకంలో ఎంతమంది ఇద్దరు భార్యలతో సంసారం చేయడం..."

"నో! అందుకు ఈ స్వేచ్ఛ అంగీకరించదు రాజీవ్ నా భర్త హృదయంలో అర్ధాంగిగా నాకొక్క దానికే స్థానంవుండాలి. దీన్ని సెల్ఫిష్ అనండి. మరేమైనా అనుకోండి. మీ ప్రేమనూ — హృదయాన్ని ఇద్దరికీ పంచడం నేను సహించలేను.

అందుకే మీకు ఈ స్వేచ్ఛ కావాలో తేజ కావాలో తేల్చుకోండి! ఇక మీరెళ్ళిరావచ్చు. గుడ్‌బై!" చకచకా వెళ్ళి వీధి తలుపులుతెరచి నించుంది.

గత్యంతరంలేక భారంగా అడుగు లేసుకుంటూ వెళ్ళి కారుస్టార్ట్ చేశాడు.

'స్వేచ్ఛ లేనిదే బ్రతుకలేను— బ్రతుకలేను!' అతడి మనసులో ఈ ముద్రబలంగా బలపడిపోయింది.

స్వేచ్ఛను పెళ్ళాడాలంటే తేజనేం చేయాలి?

నిదానించిస్తే! ఎందుకు ఇస్తున్నావ్ అని సమాజం నిలేస్తే — ఏమని సమాధానం చెప్పాలి.

ఈ మనఃక్షోభతోనే రోజులు గడిచిపోతున్నాయ్. ఇంటికెళ్ళడానికి బుద్ధిపుట్టడం లేదు — సాయంత్రమవగానే స్వేచ్ఛ మీదకి మనసుపోతూంది. ఆమె ఇంటికే వెళుతున్నాడు. ఆమెతో కలిసి తాగుతున్నాడు — ఆమెతోనే కాలక్షేపం చేస్తున్నాడు. ఆమె కౌగిలిని వదలలేక వదలలేక ఏ అర్ధరాత్రివేళకో ఇంటి ముఖం పడుతున్నాడు.

ఆ రోజు మధ్యాహ్నం సమయం హాస్పిటల్ కి వెళుతున్న రాజీవ్! "హాయ్ ఫ్రెండ్! నమస్తే" అంటూ స్వేచ్ఛ నవ్వుతూ చేయివేసి దగ్గరకు లాక్కుని తీసుకువెళ్తున్న అతన్నిచూసి క్షణకాలం నివ్వెరపోయాడు.

అతను... హాస్పిటల్ సూపరింటెండెంట్ గారబ్బాయి. డాక్టర్ గౌరవ్. అతను స్టేట్స్ లోనే స్థిరపడిపోయాడు. పెళ్ళికోసం ఈ మధ్యనే ఇండియా వచ్చాడు. మళ్ళీ త్వరలోనే వెళ్ళిపోతాడని తెలుసు.


స్వేచ్ఛకి అతనితో పరిచయం కలిగింది? మరీ అంత సన్నిహితంగా అతి దగ్గరగా వెళుతున్న వారిని చూసి రాజీవ్ హృదయాన్ని రంపంతో రెండు ముక్కలుగా కోస్తున్నట్లుగా విలవిల్లాడిపోయాడు.

వెనుదిరిగి చూసిన స్వేచ్ఛ రాజీవ్ తననే చూస్తున్నాడని గ్రహించి "జస్ట్ ఎ మినిట్" అని అంటూ గౌరవ్ ని అక్కడే వదిలి రాజీవ్ దగ్గరికి వచ్చింది.

"స్వేచ్ఛా! ఏమిటి పని?"

"ఏం చేయమంటావు రాజీవ్! మన పరిచయమై త్రీమంత్స్ అయ్యిందా! కానీ ఇప్పటివరకూ ఏదీ తేల్చడంలేదు. నువ్వు తేజను వదులుకోలేవు. నాకు దూరమై బతుకలేవు! నన్నేం చేయమంటావ్ చెప్పు! నా మనసు నీ మీదే వున్నప్పటికీ వయసు మాత్రం తోడు కోసం తొందర చేస్తూంది. త్వరగా ఏదో ఒకటి తేల్చుకుని చెప్పేయ్ రాజీవ్! నువ్వు నన్ను కాదంటే నేను గౌరవ్ ని పెళ్ళిచేసుకుని స్టేట్స్ కెళ్ళిపోతాను. సరిగ్గా వారం రోజులు టైమిస్తున్నాను. ఏం నిర్ణయించుకుంటావో నీ ఇష్టం" అంటూ అతనితో కలిసి వెళ్ళిపోయింది.

## వింత ఎగుమతి



బీజింగ్ లో పసిపిల్లల్ని ఎగుమతి చెయ్యటం ఈనాడు బాగా లాభంతో కూడిన వ్యాపారంగా మారింది. పోలీసు అధికారులు చెప్తున్న దాన్ని బట్టి ఇలా ఆరువేలమంది పసిపిల్లల్ని విదేశాలకు అమ్మేస్తున్నారట బీజింగ్ వాసులు!

అయితే అందులో మూడోవంతు పిల్లల్ని దత్తతకు ఇచ్చినట్లుగా నమోదుచేసి పోలీసుల కళ్ళుకప్పుతోంటే మిగిలిన వారిని హాంగ్‌కాంగ్ ద్వారా ఎగుమతి చేస్తున్నారట! ఈ మధ్యనే 8వేల డాలర్లకు ఓ పసిపాపను అమ్ముతున్న లాయర్ని అరెస్టు చేశారు పోలీసులు! పాపం... పసికందులు!!

[illegible]

రాజీవ్ వెళ్ళి తన ఛాంబర్‌లో కూర్చున్నాడు.

"తేజనేం చేయాలి? ఇక ఎన్నో రోజులులేవు. ఆలస్యం చేస్తే స్వేచ్ఛ తనవాదిలి శాశ్వతంగా వెళ్ళిపోతుంది ఇప్పుడెలా!"

"సార్! ఎమర్జన్సీ వార్డులోని పేషెంట్‌కి సీరియస్‌గా వుంది — మీరోసారి వచ్చిచూడండి" అసిస్టెంట్ డాక్టర్ వచ్చి చెప్పాడు.

"పద" అంటూ నిరాసక్తంగా అతడిని అనుసరించాడు రాజీవ్.

ఆ పేషంట్ కొన ఊపిరిలో కొట్టు కుంటోంది! ఏదో చెప్పాలని శత విధాలా ప్రయత్నిస్తుంది.

"ఈమె నలుగురు పిల్లల తల్లండీ! ఈ మధ్యనే ఎందుకో మెంటల్‌గా ప్రవ ర్తించేదట భర్తలేని సమయంలో గన్నేరుకాయలు నూరుకుని తాగేసిందట. ..." నర్స్ చెబుతూంది.

"అవునండీ! ఈమె పిచ్చిపిచ్చిగా ప్రవ ర్తించడం మేమూ చూశామండీ" ఇరుగుపొరుగు వారు చెబుతున్నారు.

ఆమెతల అడ్డంగా తిప్పుతూ కాదు కాదన్నట్లు సంజ్ఞ చేస్తూంది 'నా చావుకు కారణం నా భర్తే!' అని అన్నట్లుగా నోటమాట రాకపోయినా ఆ కళ్ళసంజ్ఞల ద్వారా స్పష్టంగానే తెలుస్తూంది రాజీవ్‌కి.

కానీ! రాజీవ్ మనసు ఇక్కడలేదు. తేజను కూడా ఇలాగే చంపేస్తే! బంధువులందు నాపై సానుభూతి వచ్చేవరకు తను నిర్దోషి.

ఇక స్వేచ్ఛ తన స్వంతమైపోతూంది. అప్పుడు యుగమొక క్షణంలా ఆమెలో అమర సుఖాల్లో మునిగిపోవచ్చు.

అందరూ ఒక్కసారిగా ఘొల్లుమని ఏడ్వడంతో — చప్పున తల తిప్పి పేషంట్‌వైపు చూశాడు.

అప్పటికే నర్స్ ఆమె ముఖం మీద దుప్పటికప్పుతోంది.

ఆ భర్త ముఖంలో ఏదో పెద్ద బరువు దిగినట్లు రిలీఫ్ — మరేదో ఆనందం స్పష్టంగా కనబడుతుంది.

వెళ్ళి తన సీట్‌లో కూర్చున్నాడు. ఇప్పుడు తను వేయబోతున్న ప్లాన్ పకడ్బందీగా వుండాలి. ఎవ్వరికీ అణుమాత్రమైనా సందేహం కలుగకూడదు. దీర్ఘంగా ఆలోచించసాగాడు రాజీవ్.

సాయంత్రం త్వరగానే ఇంటికెళ్ళాడు. తేజనూ— పిల్లల్ని తీసుకుని సినిమాకెళ్ళాడు. ఆ రోజంతా సరదాగా గడిచిపోయింది.

తేజ ఆనందానికి అవధుల్లేకుండా పోతుంది. ఇన్నాళ్ళకి శ్రీవారు మారారని తెలిసి ఆమె ముఖంలో నూతనోత్సాహం వెల్లివిరుస్తూంది.

ఆ మరు రోజు కూడా త్వరగానే ఇంటికెళ్ళాడు.

పాలల్లో ఏదో పౌడర్ కలిపి "నువ్వు చాలా నీరసంగా వున్నావు ఈ పాలు తాగు తేజా!" అంటూ బలవంతంగా గ్లాసు నోటి దగ్గరుంచాడు.

ఆ పాలు కొంచెం చిరుచేదుగా వున్నా శ్రీవారు అంత ప్రేమగా తాగిస్తూంటే

కాదనలేక — వారి తృప్తికోసం ఎలాగో కళ్ళుమూసుకుని తాగేసింది.

"నరాల బలహీనతకి ఈ ఇన్‌జక్షన్ వేస్తాను" అంటూ ఆప్యాయంగా ఆమె జబ్బనందుకుని మెల్లగా పొడిచాడు.

అడ్డుచెప్పలేకపోయింది తేజ.

పిల్లలు లాన్‌లో ఆడుకుంటున్నారు.

"తేజా! నేనిప్పుడే హాస్పిటల్‌కి వెళ్ళొస్తాను. నువ్వూ, పిల్లలూ తయారుగా వుండండి — సరదాగా ఎక్కడికైనా వెళదాం" అంటూ వెళ్ళిపోయాడు.

తేజకి కళ్ళు మసకబారుతూ — వళ్ళుతూలిపోతూవున్నా — భర్త సన్నిధిలో తనలోని మార్పుని పెద్దగా పట్టించుకోలేకపోయింది.

పనివాడితో పిల్లల్ని తీసుకురమ్మని చెప్పి ఆమె డ్రెస్ చేసుకోవడానికి గదిలోనికి వెళ్ళబోతున్నదల్లా టీపాయ్‌ని తన్నుకుని దబ్బున కూలబడిపోయింది.

ఇప్పుడు తనకి ఏమీ కానరావడం లేదు — చెవులు మూసుకుపోయినట్లుగా వుంది. కనుల ముందు ఏవో వలయాలు వలయాలుగా తిరుగుతున్నట్లుగా వుంది.

ఎలాగో మెల్లగా లేచి నిలబడగలిగింది.


ఇంతలో "మమ్మీ!" అంటూ స్వీటీ పరుగెడుతూ వచ్చి కాళ్ళను చుట్టేసుకుంది.

"ఛీ!!! పో!! కుక్కా!" అంటూ పెద్దగా అరుస్తూ కాలికొద్దీ తన్నేసింది. ఆ వూపుకి స్వీటీ ఎగిరి వెళ్ళి తల గోడకు కొట్టుకుని — ముదురుచిట్లి రక్తం కారసాగింది. అది చూడగానే దగ్గరికి వెళ్తున్న బాబు భయంతో దూరంగా పారిపోయాడు.

"అందరూ ఏమైపోయారు! ఇంట్లోకి కుక్కలన్నీ వచ్చేస్తున్నాయ్"

"ఏంటమ్మగారూ! ఏమైంది మీకు. ఆదుర్దాగా దగ్గరికి వెళ్ళి చేయందుకుంది" వంట మనిషి సీతమ్మ.

"ఎవర్నువ్! వెళ్ళు! ముందవతలికి



అసలు మీరంతా ఎవరు ఇక్కడ్నుంచి వెళతారా లేదా'' ఉన్మాదిలా ఊగిపోతూ — బిగ్గరగా అరుస్తూ చేతికందిన వస్తువులన్నింటినీ విసిరి కొడుతూ — తిడుతూంది తేజ.

''హల్లో! హలో బాబుగారండీ! అమ్మగారికి పిచ్చిపట్టిందండీ! అందర్నీ కొడుతూంది. మీరు త్వరగా రావాలి!'' పనివాడు ఫోన్‌చేశాడు.

తన పథకం ఫలించింది — స్వేచ్ఛా ఇక నువ్వు నాదానివే! తృప్తిగా అనుకున్నాడు.

వెంటనే తేజ మెంటల్ హాస్పిటల్లో అడ్మిట్ చేయబడింది.

రాజీవ్ దిగులు చెందుతున్నట్లు గడ్డం పెంచేశాడు.

మామూలుగా మారిన తేజ రాజీవ్‌తో ఇంటికి తీసుకెళ్ళమని గొడవచేస్తే మరొక్క రోజు హాస్పిటల్లో రెస్ట్ తీసుకోమనీ — మరురోజు ఇంటికి తీసుకు వెళతాననీ బలవంతంగా ఒప్పించాడు. ఆ రోజే బంధువులందరికీ లెటర్స్ రాసేశాడు.

డాక్టర్ రాజీవ్‌గారి భార్యకి పిచ్చిపట్టిందట. లేబర్ రూంలోకి వెళుతూన్న స్వేచ్ఛ నర్సులు చెప్పుకుంటున్న ఈ వార్త విని కొయ్యబారిపోయింది.

తేజకి పిచ్చా! లేదు... ఇందులో ఏదో మోసముంది. రాజీవ్ నన్ను పొందడానికి — ఆమెని వదులుకోడానికి ఏదో ఘోరమైన పథకం వేసినట్లున్నాడు.

ఇప్పుడు తేజ!

రేపు?

ఇంకో వయ్యారిభామ రాజీవ్‌ని వలలో వేసుకున్నప్పుడు — స్వేచ్ఛకి పిచ్చి పట్టిందని చాటింపు వేస్తాడా!

తనదాకా వస్తేనే తెలియదన్నట్లు — తేజ స్థితిలో తన మోహింపుకోగానే నిలువెల్లా వణికిపోయింది. నో! నా మూలంగా ఆమెకి అన్యాయం జరగడానికి వీల్లేదు.

వెంటనే గౌరవ్ దగ్గరికెళ్ళి రేపే రిజిస్ట్రార్ ఆఫీసులో పెళ్ళి జరగాలని ఒప్పించింది. ఈ వార్త చెప్పడానికి రాజీవ్ గది దగ్గరకు వచ్చింది.

అతను మూడు రోజులు సెలవుపెట్టారని తెలిసింది.

అవును. తను రాజీవ్‌కిచ్చిన గడువులో మిగిలింది మూడ్రోజులేగా!

రేపు గౌరవ్‌ని పెళ్ళిచేసుకోగానే వెంటనే ఇక్కడ్నుంచి వెళ్ళిపోవాలి.

నా వేలితో నేనే కళ్ళు పొడుచుకున్నట్లు — నేను చేసిన తప్పు ఏమిటో ఇప్పుడు స్పష్టంగా తెలుస్తూంది.

'పెళ్ళయి — భార్యా బిడ్డలున్నారని తెలిసీ — అతడిని నా వలలో వేసుకోవడం తప్పు. అతడిని కోరికలతో రెచ్చగొట్టి నా కౌగిలిలో కట్టేసుకోవడం శుద్ధ తప్పు.

ఇప్పుడు నా మూలంగా ఆ అమాయకురాలు తేజని హింసించడం తప్పేకాదు— మహాపాపం కూడా.

రాజీవ్ తేజలు అన్యోన్యంగా వుండటమే నాక్కావలసింది.'

వెంటనే లేటర్ పాడ్ అందుకుని ఇలా రాయసాగింది.

''రాజీవ్ గారికి,

తేజని ఈ దుస్థితికి తీసుకు రావడానికి మూలకారణం నేనే! మిమ్మల్ని పెళ్ళిచేసుకుంటే — రేపు నాక్యూడా ఆగతి పడుతూందని తెలుసు.

నా తప్పులు క్షమించండి— అమాయకురాలైన తేజకు అన్యాయం చేయకండి — మీరిద్దరూ మునుపటిలా — కలకాలం ఆనందంగా వుండాలి— మీ సంసారం చల్లగా సాగాలి— అదే నాక్కావలసింది. నన్నిక మరచిపోండి. నేను గౌరవ్‌ని పెళ్ళిచేసుకుని వెళ్ళిపోతున్నాను. సెలవ్.

—స్వేచ్ఛ

అటెండర్‌ని పిలిచి — "ఇది అర్జెంటుగా డాక్టర్ రాజీవ్ గారింటికెళ్ళి ఇవ్వు — నేనివ్వమన్నానని చెప్పి ఇవ్వు — మరెవ్వరికీ ఇవ్వకు. వెంటనే వెళ్ళు!" అంటూ ఆ కాగితాన్ని మడిచి అతని చేతికిచ్చింది.

ఆ లెటరందుకుని రాజీవ్ ఇంటికెళ్ళాడు.

అతను తేజని తీసుకురావడానికి హాస్పిటల్‌కి వెళ్ళాడని తెలిసి — చాలా సేపటి వరకూ అక్కడేకూర్చుని ఎదురుచూడసాగాడు—

"మబ్బులు కమ్ముకొస్తున్నాయ్. వర్షం వచ్చేట్టుగా వుంది! డాక్టరమ్మ అర్జెంటుగా ఇచ్చి రమ్మంది కాబట్టి — అక్కడికే వెళ్ళి ఇచ్చేస్తేసరి!" అనుకుంటూ మెంటల్ హాస్పిటల్ దారి పట్టాడు.

అటెండర్ లెటర్ తీసుకుని అటు వెళ్ళిన ఓ పదినిమిషాలకంతా — కారులో తేజని తీసుకుని రాజీవ్ వచ్చాడు.

స్వీటీ తలకు తగిలిన గాయం ఇంకా మానలేదు. పిల్లలు ఆమె దగ్గరికి రావాలంటేనే భయపడుతున్నారు.

అసలు ఆమెకి ఏం జరిగిందో అర్థం గావడం లేదు— తలకు పెద్దకట్టుతో తిరుగుతున్న స్వీటీని చూస్తూంటే — తేజ ప్రాణం విలవిల్లాడిపోతూంది.

రాజీవ్ ఇంటికెళ్ళి పోయాడని తెలుసుకుని — హాస్పిటల్ నుండి వెనుదిరిగి మళ్ళీ ఇంటిదారి పట్టాడు అటెండర్.

వర్షం బాగా పెద్దదయ్యింది. లెటర్ తడిచిపోతూందేమోననే భయంతో ఓ షెల్టర్ కింద ఆగిపోయాడు.

ఇవ్వాళ అందరికీ లెటర్స్ అందిపోయి



## భారతం

పేకాటలో సర్వం వోడిపోయి ఇంటికొచ్చాడు బోధమూర్తి. భార్య భాగ్యలక్ష్మి గొడవచేస్తుంటే—

"నామీద మహాభారతం ప్రభావం ఎంతో వుంది. ధర్మరాజు నాకు ఆదర్శం. ధర్మరాజంతటి వాడిని కావాలనే నేను పేకాట ఆడుతున్నాను" చెప్పాడు బోధమూర్తి.

"అయితే నేనూ మీలా భారతాన్నే అనుసరిస్తాను. ధర్మరాజు తమ్ముళ్ళెక్కడున్నారో వెదుకుతాను" ఠక్కున అంది భాగ్యలక్ష్మి.

—కె.వెంకట రామ అక్కయ్య
(కంకిపాడు)

వుంటాయి. రేప్పొద్దుటికంతా అందరూ హుటాహుటిన దిగేస్తుంటారు.

వాళ్ళు వచ్చేలోపలే తేజని చంపేసేయాలి! స్వేచ్ఛని వా దాన్ని చేసుకోవాలి.

విషమిచ్చి చంపేస్తే!

శవాన్ని చూడగానే — అందరికీ డౌట్ వస్తూంది. పోస్ట్‌మార్టం చేశాక — హంతకుడ్ని నేనేనని తెలిసిపోతూంది.

మేడపై నుండి క్రిందకి తోసేస్తే!

కాలో చెయ్యో విరిగి ప్రాణం పోకపోతే — తోసింది నేనేనని నిర్ధారణ అవుతుంది. సమయం మించి పోతూంది — తేజని ఇప్పుడెలా చంపాలి.

తేజ అర్జెంటుగా చచ్చిపోవాలి అంటే! ఒకే ఒక మార్గం — అదే సజీవ దహనం.

బాగా చీకటి పడిపోయింది — వర్షం ఎంతకీ తగ్గుముఖం పట్టకపోయేటప్పటికి రాజీవ్‌గారికి రేప్పొద్దునే వెళ్ళి ఇవ్వవచ్చని — వెనుదిరిగి ఇంటికెళ్ళిపోయాడు.

* * *

"తేజా! ఇవ్వాళ గుడికి వెళదామా!"

"ఇంత ప్రొద్దున్నేనా! సాయంత్రం వెళదాం లెండి!" అంది తేజ.

"లేదు తేజా! ఉపవాసంతో గుడికెళితే చాలా మంచిదంటారు అదీ నీ ఆరోగ్యం కోసమే నేనలా మొక్కుకున్నాను."

"అలాగే... మీ ఇష్టం" అంటూ తల స్నానం చేయడానికి అటాచ్‌డ్ బాత్రూంలోకి వెళ్ళిపోయింది.

"అహాహా! ఇక్కడొద్దు— ఈ బాత్‌రూంలో నేను స్నానం చేస్తాను. ఈ ఒక్కసారికి పెరట్లో వున్న బాత్రూమ్‌లో నువ్వు స్నానం చేసేసెయ్! అప్పుడు టైం వేస్ట్ అవకుండా త్వరగా వెళ్లొచ్చు! ప్లీజ్" బ్రతిమాలుతున్నట్లుగా గడ్డం పుచ్చుకున్నాడు.

తేజ చిరునవ్వును చిందిస్తూ — శ్రీహరి ప్రేమకు పులకించి పోతూ— చీర తీసుకుని వెళ్ళిపోయింది.

ఇంట్లో ఎవరైనా చుట్టాలొస్తేనే — ఆ పెరట్లో వున్న బాత్రూంని వాడుకుంటారు. లేకపోతే దాన్ని పెద్దగా ఎవరూ వాడరు. ఎందుకంటే దానికి పై కప్పు వుండదు గనక.

పనివాడు చెట్లకు నీళ్ళుపోస్తున్నాడు. పిల్లల్ని లేపడానికి వంటావిడ సీతమ్మ మేడపైకి వెళ్ళింది.

ఇదేమంచి సమయం — రాజీవ్ ఇక ఆలస్యం చేయకుండా కిచెన్‌లో మూల నున్న అయిదు లీటర్ల ప్లాస్టిక్ టిన్‌లోని కిరోసిన్

అగ్గిపెట్టె అందుకుని స్టోర్‌రూంలో వున్నస్టూల్‌ని మరోచేత్తో పట్టుకుని పరుగున వెళ్ళి రెప్పపాటులో స్టూ లెక్కి పై నుండి కిరోసిన్ అంతా గుమ్మరించి అగ్గిపుల్ల వెలిగించి . అరేదులో వేసి ఆ ప్లాస్టిక్ టిన్ అగ్గిపెట్టెను కూడా ఆ బ్రాత్రూంలోనే పడవేసి ఆ స్టూల్ స్టోర్‌రూంలో యధాస్థానంలో పెట్టి పైకెళ్ళి తన గదిలో పడుకునేశాడు.

ప్రక్క గదిలోంచి పిల్లల్ని లేపుకుని ఆయాగా వస్తూ — గదిలోనికి తొంగిచూసి ''బాబుగారూ'' అంటూ పిలిచింది సీతమ్మ.

''ఏమిటి సీతమ్మా!'' ఏమీ ఎరగనట్లు స్తంభం దగ్గరికెళ్ళి నించున్నాడు రాజీవ్.

'అమ్మగారు.. ఈ రోజేమిటో స్నానం చేయడానికి పెరట్లో వున్న బాత్రూంలోకివెళ్ళారండీ!''

''అరె! అదేంటీ! తేజ అసలు ఎప్పుడు వెళ్ళేదికాదుగా!''

''అవునండీ!''

''సీతమ్మా! తేజ వెళుతుంటే నువ్వు అడ్డుచెప్పకుండా చూస్తూ వూరుకున్నావా!''

''అడిగానండీ! ఏమీ సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయిందండీ మళ్ళీ రెట్టించి అడుగుదామంటే మున్నటిలాగా కొడుతుందేమోనని భయం వేసి మీ కాడికొచ్చి చెబుతున్నానండీ. అమ్మాయి గారికింకా పిచ్చి తగ్గినట్లు లేదండీ!''

సీతమ్మ తేజను చిన్నప్పట్నుంచీ ఎత్తుకుని పెంచింది. అందుకే తేజతో పాటు ఆమె తల్లిదండ్రులు సీతమ్మని తోడిచ్చి పంపారు.

''ఇంకొక్కసారి డాక్టరుగారి దగ్గరకెళ్ళి చూయించండి...''

''బాబుగారూ! కొంపమునిగిపోయిందండీ! అమ్మగారి బాత్రూంలో తగలబడిపోతున్నారండీ!''

''ఆ!!!!'' అంటూ ఒక్క ఉదుటున మెట్లు దిగి పరుగెట్టాడు రాజీవ్. ఆ వెనకాలే సీతమ్మ గుండెలు బాదుకుంటూ పరుగులంకించుకుంది. పిల్లలిద్దరూ దిక్కు ముఖాలేసుకుని భయంభయంగా వాళ్ళననుసరించసాగారు.

తేజ కేకలు — ఫెళ్ళున స్కాల్ పగిలిన చప్పుడు.

నిశ్శబ్దం — అంతా నిశ్శబ్దం.

అయిపోయింది తేజ బ్రతుకు ముగిసిపోయింది.

ఆమె ఆయువు గాలిలో కలిసిపోయింది.

ఇన్నేళ్ళ పవిత్ర బంధం ఒక్కసారిగా పుటుక్కున తెగిపోయింది.

'ఎందుకింత తొందర పడ్డావ్!' అని రాజీవ్ అంతరాత్మ పదే పదే ప్రశ్నిస్తోంది.

తేజ తల్లిదండ్రులు వచ్చారు. ఆ వెనుకే అమ్మా నాన్నలు కూడా వచ్చారు. అందరూ కంటికీ మంటికీ ఏకధారగా ఏడుస్తున్నారు.

''సార్'' ఉలిక్కిపడి వెనుదిరిగి చూశాడు.

''ఈ ఉత్తరాన్ని స్వేచ్ఛమ్మగారు మీకివ్వమన్నారండీ!''

ఆత్రంగా అందుకుని చదివాడు.

అంతే! ఆ మరుక్షణం — దిక్కులు పిక్కటిల్లేలా పిచ్చిగా నవ్వుతున్నాడు.

* * *

తలంతా అంట్లు గట్టి పీలికలు పీలికలైన బట్టలతో మీ వూళ్ళో ఓ పిచ్చివాడు తిరుగుతున్నాడా! అతడెవరో కాదు నీటి బుడగలాంటి స్వేచ్ఛ కోసం అమృతకలశమైన తేజని అంతం చేసిన డాక్టర్ రాజీవ్.